


'టిడిపి విజయం ఖాయం'


ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో నాయకులు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని ప్రముఖ టిడిపి నేత నెక్కంటి ఆదినారాయణ అన్నారు. మండలంలోని లంకలకోడేరులో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆ పార్టీ నేతలతో కలిసి నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడి విజయభాస్కర్, చల్లగళ్ల వెంకట నారాయణ, పల్లి సత్యనారాయణ, సర్పంచి చొప్పల రజని, ఎంపిటిసి ఆకుల ధనలక్ష్మి, ఆది నారాయణ, కడియం వరప్రసాద్, గుమ్మాప్పు చిన్న, పల్ల సత్యనారాయణ తాళ్లూరి విజయ, కడియం వరలక్ష్మి, పవుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి - భీమవరం



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

సమాజంలో మహిళల పట్ల వివక్ష రూపుమాపి పురుషులతో సమానంగా అన్నింటా అవకాశాలు కల్పించినప్పుడే స్త్రీలకు నిజమైన సార్థకత లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. భీమవరం యుటిఎఫ్ కార్యాలయంలో సిఐటియు, ఐద్వా, యుటిఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, జెవివి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సుకు శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి.కళ్యాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మహిళా దినోత్సవం వస్తూనే ఉంటుందని, కానీ సమస్యలు మాత్రం పరిష్కారం కావని, చేసిన వాగ్దానాలు నెరవేరడం లేదని విమర్శించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి.పూర్ణ మాట్లాడుతూ లింగ వివక్ష రూపుమాపాలని, సమానతను సాధించాలని పిలుపునిచ్చారు. ఆ విధంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగి మహిళా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సహాయ కార్యదర్శి హసీనా బేగం మాట్లాడుతూ ఆధునిక సైన్సు, సాంకేతికత, నైపుణ్యాలు పెరిగి అభివృద్ధి వేగవంతమైన క్రమంలోనూ మరింత వివక్షకు మహిళ గురవడటం దారుణమన్నారు. ఆధునిక యుగంలో మరిన్ని కొత్త సవాళ్లు కూడా స్త్రీలు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వరలక్ష్మి మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని డిజిటల్, సాంకేతిక రంగంలో సమానత్వం సాధించాలనే లక్ష్యం పెట్టుకుని ముందుకొస్తున్న తరుణంలోనే ఇరాన్‌లో బాలికా విద్యను వ్యతిరేకించే మూకలు బాలికల విద్యాలయాలపై విష వాయువులు ప్రయోగించడం దారుణమన్నారు. అనంతరం యుటిఎఫ్ కార్యాలయం నుంచి ప్రకాశం చౌక్ సెంటర్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం వర్కర్స్ నాయకులు మదీనా బీబీ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లారెన్స్ కుమారి, రాజేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: మహిళలకు పురుషులతో సమానంగా కూలి చెల్లించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కండెల్లి సోమరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లిగూడెం మండలం మారంపల్లిలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ చట్టం వచ్చిన తర్వాతే మహిళలకు పురుషులతో సమానంగా కూలి వస్తుందన్నారు. మిగిలిన ఏ తరహా పనులకు కూడా సమాన కూలి ఇవ్వటం లేదన్నారు. ఉపాధి పని ప్రదేశాల్లో టెంట్లు, పనిముట్లు లేక కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. చేసిన పనులకు వేతనాలు వేతనాలు సరిగా రాక ఇబ్బందులు పడుతున్నామని పలువురు కూలీలు వాపోయారు. ఈ కార్యక్రమంలో పిల్లా రామలక్ష్మి, కనపర్తి ఈశ్వర్, కె.సూరిబాబు, టేకు దుర్గ, చిట్టా వెంకటేశ్వర్లు, కె.సుబ్బారావు, కె.దేవి, తొత్తడి నారాయణరావు, కారంకి శ్రీనివాసరావు, గడ్డం మార్తమ్మ, షేక్ హుస్సేన్, కె.శాంత, కోటిపల్లి రాధాకృష్ణ, గడ్డం అరుణ, చంద్ర పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తాడేపల్లిగూడెంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సుకు బంకురు యశోద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పోగాకు పూర్ణ మాట్లాడుతూ సమానత్వం సాధించాలని, ఐక్య పోరాటాలు చేపట్టాలన్నారు. ఈ సదస్సులో పట్టణ అధ్యక్షులు పావని, బంకురు యశోద, మండల కార్యదర్శి పాలపూరి సత్యవతి పాల్గొన్నారు.

నరసాపురం: మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక 25 వార్డు ఆదర్శనగర్ కాలనీలో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో మహిళలతో సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐద్వా నరసాపురం పట్టణ కార్యదర్శి అడ్డాల మీనాకుమారి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మహిళలు హక్కుల కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు జరిగాయన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు, సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం స్వాతంత్ర్యానికి ముందు నుండి అనేక మంది సంఘసంస్కర్తలు పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు కవురు లక్ష్మి, బూడిద భువనేశ్వరి, భవాని, సిహెచ్.జ్యోతి, సీరం అన్నపూర్ణ, జి.పద్మ పాల్గొన్నారు.


గ్యాస్ బండ మోస్తూ వినూత్న నిరసన తెలుపుతున్న నాయకులు

గ్యాస్ ధరల పెంపుపై నిరసన

ప్రజాశక్తి - వీరవాసరం

పెంచిన గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నవుడూరు సెంటర్‌లో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్‌ను తలపై పెట్టుకుని మోస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇక తమకు కట్టెలపొయ్యే గతి అంటూ మహిళా నాయకులు కట్టెల పొయ్యిపై చేస్తూ వంట చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నేత జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ రైల్వే, ఎల్ఐసి, ఓడ రేవులు వంటి ప్రభుత్వరంగ సంస్థలను అంబానీ, ఆదానీలకు ధారాదత్తం చేస్తూ ప్రజల నడ్డి విరిచేలా వారిపై భారాలు వేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.450 ఉన్న గ్యాస్ ధర రూ.800 పెంచడాన్ని ఖండించారు. సరైన ఆదాయం లేక పెరుగుతున్న ధరలతో సతమతమవుతున్న పేదలపై గ్యాస్ భారం మోపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కేతా జ్యోతిబసు, యాళ్లబండి నారాయణమూర్తి, గొట్టుముక్కల శ్యాంబాబు, తాళ్లూరి రాము, నున్నబోయిన సత్యనారాయణలు పాల్గొన్నారు.

మహిళలు.. సమాజానికి పట్టుకొమ్మలు : కలెక్టర్ ప్రశాంతి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

భీమవరం : అన్నిరంగాల్లోనూ పురుషులతో సమానంగా మహిళకు హక్కులు, రిజర్వేషన్లు కల్పించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, నవసమాజం ఏర్పడుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మహిళలు ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించుకున్నారన్నారు. మహిళలే సమాజానికి పట్టుకొమ్మలని ఆమె అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పలుశాఖల్లో ముఖ్యఅధికారులుగా మహిళలే బాధ్యతగా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పెంచే విధానం మారాలని, ఆడపిల్లలు, మగపిల్లలను సమానంగా పెంచాలని, లింగ భేదాలు చూపించకూడదని కోరారు. ఆడపిల్లలకు పోరాడే శక్తిని, ధైర్యాన్ని ప్రతీ తల్లితండ్రులు అందించాలన్నారు. ఒక్క మహిళా దినోత్సవం నాడే మహిళలను గౌరవిస్తే సరిపోదని నిత్యం వారిని గౌరవించిన నాడే నవసమాజం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి పి.శ్రీసత్యదేవి, డిఆర్‌ఒ కృష్ణవేణి, డిపిఒ ఎం.నాగలత, డిఎస్‌ఒ ఎన్.సరోజ, సౌజన్య, శ్రీవిద్య, ఐసిడిఎస్ పీడీ సుజాత రాణి, సోషల్ వెల్ఫేర్ అధికారి కె.శోభారాణి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్ప రాణి, వివిధ శాఖల మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం.. బెంగ..!

రబీ ధాన్యం రైసుమిల్లులకు కేటాయింపుపై ఉత్కంఠ
నిడమర్రు మండల రైతుల్లో ఆందోళన
గణపవరం 'పశ్చిమ'లో కలవడంతో మిల్లుల సమస్యపై చర్చ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రబీలో ధాన్యం విక్రయాలపై నిడమర్రు మండల రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ధాన్యం విక్రయాలకు సంబంధించి జిల్లా యూనిట్‌గా రైస్ మిల్లుల కేటాయింపులు చేస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో గడిచిన ఖరీఫ్‌లో నిడమర్రు మండలానికి సంబంధించిన ధాన్యం మొత్తం పక్కనే ఉన్న గణపవరం మండలంలోని నాలుగు మిల్లులకు కేటాయించారు. లారీలు అందుబాటులో లేకపోయినా రైతులు ట్రాక్టర్లలో తమ ధాన్యం మిల్లులకు తరలించారు. ఇది రైతులకు ఎంతగానో ఊరటకలిగించింది. అప్పట్లో గణపవరం మండలం ఏలూరు జిల్లాలోనే ఉండటంతో రైసుమిల్లల కేటాయింపులో ఇబ్బంది లేకుండా పోయింది. గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో కలుపుతూ ప్రభుత్వం ఇటీవల గజిట్ విడుదల చేసింది. నిడమర్రు మండలం ఏలూరు జిల్లాలోనే ఉంది. నిడమర్రు మండలంలో రబీలో దాదాపు 11వేల ఎకరాల్లో వరిపంట సాగైంది. 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉంది. గణపవరం మండలం వేరే జిల్లాలో ఉందన్న కారణంతో నిడమర్రు మండల రైతులకు అక్కడ రైస్ మిల్లులు కేటాయించకపోతే తీవ్ర ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఏర్పడనుంది. ఖరీఫ్‌లో లారీలు సక్రమంగా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారం, పదిరోజులు లారీలకోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిడమర్రు మండలంలోని రైతులంతా దగ్గరలో గణపవరం మండంలోని రైసు మిల్లులకు ధాన్యం ట్రాక్టర్లపై రైతులు తరలించారు. రబీలో ధాన్యం విక్రయాలు కూడా గణపవరంలోని రైస్ మిల్లులను కేటాయించాలని నిడమర్రు మండలంలోని రైతులు కోరుతున్నారు. అలాకాకుండా దెందులూరు, ఏలూరు పరిసర ప్రాంతాల్లో మిల్లులకు కేటాయిస్తే తీవ్ర ఇబ్బందులు తప్పవన్న భయం రైతులను వెంటాడుతోంది. అదే జరిగితే లారీల్లో మాత్రమే ధాన్యం తరలించాల్సి వస్తోంది. ట్రాక్టర్లు వినియోగించడం కుదరదు. లారీల ఇబ్బందులను ఖరీఫ్‌లో రైతులు అనుభవించారు. దీంతో నిడమర్రు మండలంలోని ధాన్యం జిల్లాతో సంబంధం లేకుండా పక్కనే ఉన్న గణపవరం మండలంలోని రైసుమిల్లులకు కేటాయిస్తేనే రైతులకు ఇబ్బందులు లేకుండా ఉంటాయి. అలాకాకుండా జిల్లా యూనిట్ ప్రాతిపదికన దూర ప్రాంతాల్లోని రైస్ మిల్లులకు కేటాయిస్తే ధాన్యం విక్రయాల్లో రైతులకు ఇబ్బందులు తప్పవు. నూతన విధానంలో ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖరీఫ్‌లో తేమశాతం, తూకం, సంచులు వంటి సమస్యలతో రైతులు సతమతమయ్యారు. మిల్లర్లకు ఎదురు డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి సైతం నెలకొంది. దూరప్రాంత మిల్లులకు ధాన్యం విక్రయాలు కేటాయిస్తే రైతులకు మరింత భారంగా మారే పరిస్థితి ఏర్పడనుంది.

రబీ ధాన్యం కొనుగోలుపై పక్కా ప్రణాళిక అవసరం

ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలులో ఏలూరు జిల్లాలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ధాన్యంతో రోడ్డెక్కి ఆందోళనలు చేసిన పరిస్థితి కొనసాగింది. రబీలో ధాన్యం కొనుగోలు సమస్యలు ఎదురుకాకుండా ఉండాలంటే పక్కా ప్రణాళికలు అవసరం. మిల్లుల కేటాయింపుల నుంచి తేమశాతం, తూకం నిర్ధారణ, సంచులు అందుబాటులో ఉంచడం వంటి అనేక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. రబీ ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారులు రూపొందించే ప్రణా ళికలను బట్టి రైతులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఉంటాయి. రైసు మిల్లుల కేటాయింపుపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


జగన్ హయాంలోనే సామాజిక న్యాయం

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం


మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

జగనన్న హయాంలోనే సంపూర్ణ సామాజిక న్యాయం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎల్‌సి అభ్యర్థులు వంకా రవీంద్రనాథ్, కవురు శ్రీనివాస్, నియోజకవర్గంలోని జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఎంఎల్‌సి అభ్యర్థుల ఎంపికలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం పాటించారన్నారు. జిల్లాలో రెండు ఎంఎల్‌సి స్థానాలు ఉండగా అత్యధిక సంఖ్యాకులైన కాపు సామాజిక వర్గానికి ఒకటి, శెట్టిబలిజ వర్గానికి ఒకటి చొప్పున ముఖ్యమంత్రి కేటాయించారన్నారు. ఇందులో భాగంగా రవీంద్రనాథ్, శ్రీనివాసును అభ్యర్థులుగా ఎంపికచేసినట్లు తెలిపారు. ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్‌లో జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు జాగ్రత్తగా వ్యవహరించి ఓటింగ్ చేయాలన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి సంబంధించి రవీంద్రనాథ్‌కు తొలి ప్రాధాన్యతా ఓటు, శ్రీనివాస్‌కు రెండో ప్రాధాన్యతా ఓటు వేయాలన్నారు. స్థానిక సంస్థలు నామినేటెడ్ పదవులు ఇలా అన్నింటిలోనూ బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకమూ ఆర్థిక లబ్ధి నేరుగా మహిళల ఖాతాల్లో జమవుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా 65 లక్షల మంది వరకూ పెన్షన్ ఇస్తుంటే అందులోనూ 37 లక్షల మంది మహిళలే ఉన్నారన్నారు. ఎంఎల్‌సి అభ్యర్థి వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. మరో ఎంఎల్‌సి అభ్యర్థి శ్రీనివాస్ మాట్లాడుతూ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఈ ఎంఎల్‌సి ఎన్నికలు నాంది ప్రస్తావన కావాలని కోరారు. ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా చూసుకుని వేయాలని సూచించారు. అనంతరం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసిలు ముత్యాల ఆంజనేయులు, వరలక్ష్మి, ఎంపిపిలు పి.శేషులత, దాసరి హైమావతి, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


గ్రామస్తుల సమస్యలు వింటున్న ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు

సిద్ధాంతంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - పెనుగొండ


మండలంలోని సిద్ధాంతం గ్రామంలో బుధవారం జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు పాల్గొన్నారు. ఈ మేరకు ఇంటింటికీ వెళ్లిన ఎంఎల్‌ఎను సిద్ధాంతం శివారు ఘటాల దెబ్బ కాలనీ వాసులు నిలదీశారు. 103 ఇళ్ల పట్టాలు పెండింగ్‌లో ఉన్నాయని, కరోనా సమయంలో కొంతమందిపై అక్రమ కేసులు పెట్టారని వాటిని పరిష్కరించాలని కోరారు. అనంతరం గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడలి నాగ గోవిందు, దామోదర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


మహిళలను సత్కరించి కేక్‌కట్ చేస్తున్న కవురు శ్రీనివాస్

సంక్షేమానికి ప్రాధాన్యత : జెడ్‌పి ఛైర్మన్

ప్రజాశక్తి - పాలకొల్లు

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతిస్తోందని జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ చెప్పారు. స్థానిక వైసిపి కార్యాలయంలో వైజాగ్‌లో జరిగిన పారిశ్రామిక సదస్సు విజయవంతం అయిన సందర్భంగా బుధవారం సమావేశం నిర్వహించారు. రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడంతో భవిష్యత్తు ఎపిదే అన్నారు. జగన్ చేస్తున్న పారిశ్రామిక విధానాలకు త్వరలోనే మంచి ఫలితాలు కనబడతాయని, త్వరలో ఆరు లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్‌సి కమిషన్ సభ్యులు, చెల్లెం ఆనంద ప్రకాష్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్‌పిటిసిలు నడపన గోవిందరాజులు, గుంటూరు పెద్దిరాజు, ఎంపిపి సుమంగళి పాల్గొన్నారు. అనంతరం మహిళలను సత్కరించారు.


మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణను సత్కరిస్తున్న యాజమాన్యం, ఉపాధ్యాయులు

వ్యర్థాలన్నీ కాలువలోనే..!

నిడదవోలు - నరసాపురం కాలువ కలుషితం - గ్రామస్తుల ఆందోళన - పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్


కాలువలో జంతు కలేబరాలు, వ్యర్థాలు

నిడదవోలు - నరసాపురం ప్రధాన తాగునీటి కాలువ కలుషితంగా మారింది. ఈ కాలువ ఎన్నో గ్రామాల ప్రజల దాహార్తిని తీరుస్తోంది. లక్షల మంది ప్రజలకు ఈ కాలువ నీరే ఆధారం. అలాంటి ప్రధాన కాలువ ప్రస్తుతం చెత్తా చెదారాలు, కలుషిత వ్యర్థాలు, జంతు కళేబరాలతో నిండిపోయి నీరు కలుషితమైపోతోంది. చేసేది లేక ఆ నీటినే ప్రజలు తాగుతున్నారు. గ్రామాల్లో ఏ వేడుకలు జరిగినా వ్యర్థాలను కాలువలో పోస్తున్నారు. చనిపోయిన కుక్కలు, పిల్లులు, కోళ్ల కలేబరాలను కాలువలో పారేస్తున్నారు. దీనికితోడు పాలకొల్లు సమీపాన గల టిడ్కో ఇళ్ల వద్ద వ్యర్థాలను, చెత్తాచెదారాలను కాలువ పక్కన పడేస్తున్నారు. చాలా చోట్ల మురుగునీటి కాలువలు ఈ కాలువకు అనుసంధానించబడ్డాయి. దీనికితోడు జంతువులను వధించి వాటిని శుభ్రం చేస్తూ, వాటి వ్యర్థాలను కాలువలో పోస్తున్నారు. పాలకొల్లు నుంచి నర్సాపురం వరకూ ఎక్కడ చూసినా పూర్తి కలుషితమై ఉంది. కాలువ నిండా జంతు కళేబరాలు, ప్లాస్టిక్ వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. అయినా గ్రామాధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని, చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. కలుషిత నీటిని తాగి తాము అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకుని కాలువలో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ

ప్రజాశక్తి - భీమవరం

ప్రతి విద్యార్థి ప్రణాళికాబద్ధంగా చదివితే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారని మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ సూచించారు. స్థానిక సిఎస్ఎన్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమిషనర్ శివరామకృష్ణ మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతిగా ఆలోచించి ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో విద్య ఎంత ముఖ్యమో క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమన్నారు. దీన్ని గమనంలో ఉంచుకున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తు పూల బాటవుతుందన్నారు. అనంతరం నెట్‌బాల్ క్రీడలో నేషనల్ స్థాయికి ఎంపికైన కె.భరత్, జి.శిరీష, లావణ్యను అభినందించి సత్కరించారు. అనంతరం కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యన్నారాయణ, జాయింట్ సెక్రటరీ, నలుపు గోపి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎమ్‌డి సలీమ్ ఖాన్, జిబి సభ్యులు గాదిరాజు, సత్యనారాయణరాజు, స్కూల్ ప్రిన్సిపల్ ఎన్.నిర్మల కమిషనర్‌ను సత్కరించారు.

పాలకొల్లులో మాక్ పోలింగ్

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎంఎల్‌సి ఎన్నికల్లో భాగంగా బుధవారం ముందుగానే ఎంపిటిసిలు, సర్పంచులు ఓటింగ్ వేశారు. ఈ నెల 13న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటింగ్ వేసే విధానంపై జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ బుధవారం వైసిపి కార్యాలయంలో సర్పంచులు, ఎంపిటిసిలకు మాక్ పోలింగ్ నిర్వహించారు. తనకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని, రెండో ప్రాధాన్యత ఓటు వంకా రవీంద్రకు వేయాలని బ్యాలెట్ పేపర్ చూపించి వివరించారు. 1, 2 అంకెలు మాత్రమే వేయాలని టిక్కులు పెట్టరాదని హెచ్చరించారు. జెడ్‌పిటిసిలు నడపన గోవిందరాజు, గుంటూరు పెద్దిరాజు, పోడూరు ఎంపిపి సుమంగళి పాల్గొన్నారు.



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న అడిషనల్ డిఎస్‌పి

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని జిల్లా అడిషనల్ ఎస్‌పి అల్లూరి సుబ్బరాజు అన్నారు. హెల్మెట్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం పోలమూరులో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.సురేంద్ర కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : పట్టణంలో మెగా హెల్మెట్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. పట్టణ సిఐ నాగరాజు ఆధ్వర్యంలో ఎస్ఐలు బి.రాజు, జెజి.ప్రసాద్ పర్యవేక్షణలో హెల్మెట్ ధరించని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రజలు బాధ్యతగా హెల్మెట్‌ను ధరిస్తూ పోలీసులకు సహకరించాలని వారు కోరారు.



హోలీ సంబరాలు జరుపుకుంటున్న చిన్నారులు

గ్రామాల్లో హోలీ సంబరాలు

ప్రజాశక్తి - ఆచంట

మండలంలో హోలీ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడేరు, కరుగోరుమిల్లి, వల్లూరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం తదితర గ్రామాల్లో చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు జిమ్ముకుంటూ కేరింతలు కొడుతూ సందడి చేశారు.

పెనుమంట్ర: హోలీ పండుగను చిన్నారులు బుధవారం సరదాగా చేసుకున్నారు. పెనుమంట్ర, బ్రాహ్మణచెరువు, ఆలమూరు, భట్లమగుటూరు, ఓడూరు, నెలమూరు, వెలగలేరు, మార్టేరు, మల్లిపూడి, జుత్తిగ, సోమరాజు ఇల్లింద్రపర్రు, గుడ్డ, మామిడాడుతో పాటు ఆయా గ్రామాల్లో వీధుల్లో సరదాగా తిరిగి రంగులు జల్లుకుంటూ గడిపారు.



మాట్లాడుతున్న ప్రముఖులు

సమైక్యతా భావంతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - నరసాపురం

అందరం సమైక్యతా భావంతో ముందుకు సాగాలని వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినిమిల్లి సత్యనారాయణ తెలిపారు. స్థానిక వైఎన్ కళాశాలలో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జాతీయ సేవా పథకం ప్రాంతీయ దర్శకుల ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా కార్యక్రమం ఆరో రోజు బుధవారం సాగింది. ఈ సందర్భంగా చినిమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడారు. ఆరు రోజులుగా ఎంతో ఉత్సాహంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతంగా ముగించడం ఆనందంగా ఉందన్నారు. గుంటూరు స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎమ్‌డి ఈదా శామ్యూల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం విద్యార్థుల్లో ఆత్మ న్యూనతా భావం ఎక్కువగా ఉండటం వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వాటిని అధిగమించాలంటే ఒక్క నిమిషం ఆలోచించి కుటుంబ సభ్యులతో, స్నేహితులతో ఆలోచనలు పంచుకుంటే జీవితంలో మరో కొత్త కోణం చూసినవారవుతారని తెలిపారు. భోజనానంతరం పాలకొల్లు డిఎన్ఆర్ కళాశాల తెలుగు ప్రధానాధికారి సంకు మనోరమ విచ్చేసి మాట్లాడారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ కనకారావు, బెజవాడ వెంకట రత్నం, జాతీయ సేవా పథక ప్రాంతీయ దర్శకులైన ఎం.రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యువజన శాఖాధికారి సైదా నాగరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడె యుగంధర్

'బిసిల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం'

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్

భీమవరం రూరల్: బిసిల అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ బిసిలకు ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిసిలకు 11 ఎంఎల్‌సి స్థానాలు కేటాయించడం అభినందనీయమన్నారు. జిల్లాలో బిసిలకు రెండు ఎంఎల్‌సి స్థానాలు కల్పించి మరో మారు వైసిపి ప్రభుత్వం బిసిలకు అగ్రస్థానం ఇచ్చిందని తెలిపారు. ఏ ప్రభుత్వం వచ్చినా బిసిలు ఆయా ప్రభుత్వాలకు వెనుకబడిన కులాలుగా కాకుండా వెన్నుముకగా నిలుస్తున్నారన్నారు.

25న బిసి గర్జనను విజయవంతం చేయాలి..

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 139 బిసి కులాల అభ్యున్నతికి పెద్దపీట వేసిన బిసి గర్జనను ప్రజలందరూ విజయవంతం చేయాలని కోడె యుగంధర్ కోరారు. ఈ నెల 25న రాజమండ్రి ఆర్ట్స్ గ్రౌండ్స్ కళాశాలలో భారీగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి బిసిలందరూ ఐక్యంగా తరలిరావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉమా సోమేశ్వర జనార్దన స్వామివారి దేవస్థానం చైర్మన్ కోడె విజయ లక్ష్మి, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కడలి ధర్మారావు పాల్గొన్నారు.

నేటి నుంచి రైల్వేగేటు మూసివేత

అత్తిలి: నాలుగు రోజులపాటు లక్ష్మీనారాయణపురం రైల్వేగేటును మరమ్మతుల కారణంగా మూసివేస్తున్నట్లు తణుకు సీనియర్ సెక్షన్ రైల్వే అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీనారాయణపురం నుండి ఉనికిలి, భీమవరం వైపు రహదారి గుండా ఉన్న రైల్వే గేటును ఈనెల 9వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు మరమ్మతుల కారణంగా మూసివేస్తున్నట్లు తెలిపారు. రవాణా, వాహనదారులు గమనించాలని కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - కాళ్ల

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏలూరుపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వేగేశ్న అనురాధ అన్నారు. బుధవారం ఏలూరుపాడు హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఏలూరుపాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐదు సైకిళ్లు పంపిణీ చేశారు. ఏలూరుపాడు లయన్స్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంతెన వెంకట రవివర్మ, క్లబ్ కార్యదర్శి కనగర్ల మధుసూదనరావు, జువ్వలపాలెం ఉప సర్పంచి కఠారి లక్ష్మీపతిరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు మంతెన హిమదుర్గ, మంతెన ఉమా శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు కట్టా వెంకటేశ్వరరావు మాట్లాడారు. లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నా, సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో వెనక్కు నెట్టబడుతున్నారని టిటిడి భజన మండలి అధ్యక్షురాలు అద్దేపల్లి శ్రావణి చక్రదారి అన్నారు. ఏలూరుపాడు ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో వాసవి క్లబ్, హెచ్‌పి గ్యాస్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం పి.రమామహేశ్వరి, ఉపాధ్యాయురాలు బుగ్గవరపు ప్రవళిక, ఆశ వర్కర్ కొప్పినేని వరలక్ష్మిని సత్కరించారు.

ఉండి : మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని జెడ్‌పిటిసి సభ్యురాలు రణస్థుల కనకదుర్గ మహంకాళి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఉండి మెయిన్ సెంటర్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న గోపాలకృష్ణంరాజు ఆధ్వర్యంలో ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాయల వీర వెంకట సత్యనారాయణ ఆర్థిక సాయంతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకులు గుండాబత్తుల సుబ్బారావు ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళా అధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు హాజరయ్యారు. ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు ధర్మతేజ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను సన్మానించారు.

అత్తిలి : మహిళా దినోత్సవాన్ని మానవత ఆధ్వర్యంలో అత్తిలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అత్తిలి శాఖ అధ్యక్షుడు టివి సుబ్బారావు మాట్లాడారు. మానవత శాఖ సభ్యురాలు, పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని రమణి తెలుగు పద్యాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి, మానవత సభ్యులు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో తెలుగు యువత అధ్యక్షుడు పోలిశెట్టి చందు ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, గాజులు, కుంకుమ, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : స్త్రీలను గౌరవించాలని లయన్ కమల ప్రవీణ్ అన్నారు. స్థానిక స్మైల్ డెంటల్ హాస్పటల్ వద్ద తాడేపల్లిగూడెం వశిష్ఠ లియో క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డెంటల్ డాక్టర్ ఎస్తేర్ కమల ప్రవీణ్ కేక్ కట్ చేసి స్వీట్లు సభ్యులకు అందజేశారు. అనంతరం లియో సభ్యులు కమలా ప్రవీణ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో లియో అధ్యక్షులు మాధురి, ట్రెజరర్ సాయి శృతి, లియో ప్రజ్ఞ పాల్గొన్నారు.

మొగల్తూరు : సమాజాభివృద్ధికి మహిళలు ముఖ్య భూమిక పోషిస్తున్నారని జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ అన్నారు. మొగల్తూరులోని మండల సమైక్య భవనంలో ఎపిఎంఎం సుభాషిని ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమైక్య అధ్యక్షురాలు పాలా జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళల అన్ని రంగాల్లో ముందున్నారన్నారు. అనంతరం సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, పశు వైద్యురాలు నీలిమ, అకౌంటెంట్ దేవి, పాలా జ్యోతి, మండల సమైక్య సభ్యులు, విఒఎలను ఘనంగా




పాలకోడేరు : మహిళలను సత్కరిస్తున్న ఎంపిపి చంటిరాజు, సర్పంచి శ్రీనివాస్, నేతలు

సత్కరించారు. కార్యక్రమంలో సిసిలు సుదర్శన్, సోమరాజు, ఆనంద కుమారి, సమన్వయ కమిటీ సభ్యులు పాల రాంబాబు పాల్గొన్నారు.

నరసాపురం : ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని టిడిపి నేత కొవ్వలి రామ్మోహన్ నాయుడు అన్నారు. టిడిపి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అగ్నికుల క్షత్రియ సాధికార రాష్ట్ర కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడారు. అనంతరం మహిళలను సత్కరించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ మాట్లాడారు.

పాలకొల్లు : దీప్తి స్కూలో యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ



ఏలూరుపాడు హైస్కూల్లో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లబ్ గవర్నర్ ముచ్చెర్ల సంజయ్ పాల్గొన్నారు. అనంతరం ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలను సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుమాక రామ్మోహన్, కానూరి ప్రభాకర్, పోకల రాము, రావూరి అప్పారావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని తెలుగు సినిమా వేదిక, నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో సినీ నటి మాధవి చేతులు మీదుగా పురస్కారం అందించారు. విశ్వమానవవేదిక నిర్వహిస్తున్న ఉచిత వృద్ధాశ్రమంతో పాటు నిత్యాన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు, ఇతర సేవా కార్యక్రమాలకు విశ్వమానవవేదిక మెడికల్ టీమ్ లీడర్, పాలకొల్లు వీర మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ఎండీ జ్ఞానేశ్వరికి సినీనటి మాధవి చేతుల మీదుగా బుధవారం మహిళా పురస్కారాన్ని అందించారు.

పెనుగొండ : మండలంలోని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మహిళల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో మహిళలను, సీనియర్ ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా నాయకులు మెరిపే శ్రీనుబాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, ఎస్‌టియు, ఎపిటిఎఫ్ఎ ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పోడూరు : కవిటంలో పరకాల ట్రస్టు, మహిళా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం వ్యవస్థాపకురాలు గోపరాజు సీతాదేవి జ్ఞాపకార్థం మహిళా భవన్లో గర్భిణులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేసి పౌష్టికాహారం అందజేశారు. 104 వాహనం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై.నామగిరి, డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి శిబిరంలో పాల్గొన్న గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పేద మహిళలకు, వృద్ధులకు బెడ్‌షీట్లు, పౌష్టికాహారం అందజేశారు. అనంతరం నెట్ క్రాకర్ ఇండియా సంస్థ సౌజన్యంతో మహిళలకు ఎల్ఇడి బల్బుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు పోడూరి కృష్ణమూర్తి, 104 వైద్యసేవల మెడికల్ ఆఫీసర్ వై.నామగిరి, హోమియోపతి వైద్యురాలు మాట్లాడారు. కార్యక్రమంలో పరకాల ట్రస్ట్ ఛైర్మన్ పరకాల సూర్యమోహన్, కార్యదర్శి పరకాల రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీ రాధాంగపాణి, మహిళా మండలి అధ్యక్షురాలు గాదె ముత్యాలమ్మ పాల్గొన్నారు.

పాలకోడేరు : విస్సాకోడేరులో సెయింట్ జాన్స్ వెల్ఫేర్ సొసైటీ, సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో సెయింట్ జాన్స్ సంస్థల అధ్యక్షురాలు డాక్టర్ డిఆర్ స్వర్ణలత అధ్యక్షతన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థుల తల్లులను, ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. అలాగే మరో 200 మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచి బోల్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో ప్రాముఖ్యతమైందన్నారు. ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు) మాట్లాడుతూ స్త్రీలను గౌరవించుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. స్వర్ణలత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు సోడాదాసి నరేష్, ఆదాడ లక్ష్మీ తులసి, శృంగవృక్షం సర్పంచి జంగం సూరిబాబు, ఉపాధ్యాయులు పెనుమాల జాన్ రాజశేఖర్‌బాబు, స్కూల్ వైస్ ప్రిన్సిపల్, రిచి జాన్ కీట్స్ పాల్గొన్నారు.

మొగల్తూరు : వివేక ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ పాఠశాల సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ యు.గీతా రాంబాబు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం మహిళా దినోత్సవ థీమ్ అయిన డిజిట్ ఆల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ అనే అంశంపై ప్యానెల్ డిస్కషన్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ సాంకేతిక విద్యా సంస్థ నిట్ ఏపీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.హిమబిందు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ప్యానల్ డిస్కషన్ థీమ్ అయిన లింగ సమానత్వం కోసం ఇన్నోవేషన్ మరియు సాంకేతికతపై మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు.కళాశాల పాలక వర్గ సభ్యులు చెక్కా అప్పారావు సతీమణి దివ్య మాట్లడుతూ స్త్రీలకు సమాన అవకాశాల కల్పనలో ఇంకా కొంచెం వెనుకబాటు తనం ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు, టెక్నికల్ డైరెక్టర్ చెక్కా అప్పారావు, ప్రిన్సిపల్ రత్నాకర్‌రావు పాల్గొన్నారు. విద్యార్థులకు, మహిళా ఉద్యోగులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు

పెంటపాడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పెంటపాడు ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం గంటా మంగతాయారు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థిరపరపు రంగారావు, పిల్లి సురేష్, చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్ గా, మంత్రిగా అన్ని రంగాల్లో స్త్రీలు అభివృద్ధి చెందరన్నారు. దేశంలో స్త్రీలకు భద్రత లేదన్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా స్త్రీలపై హత్యలు, మానభంగాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారత్నం, మణి, సీత, రమణ, పెద్దింట్లు, ఉమాదేవి, శిరీష, మంగతాయారు పాల్గొన్నారు.

పాలకొల్లు : మహిళలపై లైంగిక దాడులు పెరిగిపోతున్నాయని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు డి.పద్మావతి తెలిపారు. పాలకొల్లు సమతా భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలపై దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. మధ్యాహ్న భోజన, ఆశ, హెల్త్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి రామభద్రం తెలిపారు. కార్యక్రమంలో అరటికట్ల నారాయణమ్మ, ఏలూరు విజయలక్ష్మి, దోర రత్నం, యుటిఎఫ్ పట్టణ అధ్యక్షులు వై.ప్రభాకర శాస్త్రి, శ్రీనివాస్, పట్టణ సిఐటియు కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాళ్ల : మహిళలు అభ్యున్నతి సాధించిన నాడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ



పాలకొల్లులో..



పెనుమంట్ర : మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పద్మజ

అన్నారు. కోపల్లె హైస్కూల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సభకు వేగేశ్న అనురాధ అధ్యక్షత వహించారు. డిఇఒ వెంకటరమణ మాట్లాడుతూ స్త్రీ లేని సమాజ మనుగడ ఉండదన్నారు. కాళ్ల ఎంపిపి శిరీష విశ్వనాధరాజు, ఎంఇఒ ఎ.రవీంద్ర మాట్లాడారు. నేడు ఉద్యోగాల్లో 50 శాతంగా ఉన్న మహిళలు 80 శాతానికి చేరుకునే రోజు దగ్గరలోనే ఉందన్నారు. పిహెచ్‌సి వైద్యాధికారి రమామహేశ్వరి మాట్లాడారు. అనంతరం వివిధ విభాగాలకు చెందిన 25 మంది మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో కోపల్లె హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ మూర్తి, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణంరాజు, మండల అధ్యక్షుడు బిఆర్ఎం కె.స్వామి, ప్రధాన కార్యదర్శి కె.శంకర్రావు, గౌరవాధ్యక్షులు కె.సత్యనారాయణ, సీనియర్ నాయకులు వి.శ్రీనివాసరాజు, పి.శ్రీరామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

పెనుమంట్ర : మహిళా దినోత్సవం పోలమూరులో ఐద్వా, డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు డివైఎఫ్ఐ మండల నాయకురాలు చింతపల్లి జయశ్రీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మజ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దిశా వంటి చట్టాలు ఎన్ని ఉన్నా హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం శిక్షలు కఠినంగా అమలు చేయాలన్నారు. డివైఎఫ్ఐ నాయకురాలు చింతపల్లి ముమ్వ, అంగన్వాడి టీచర్ నాగమణి, ఇంజినీరింగ్ విద్యార్థి దొంగ వందన మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మిడ్ డే మీల్స్ వర్కర్స్, ఆశా వర్కర్లు, శ్రామిక మహిళలు పాల్గొన్నారు.

యలమంచిలి: చించినాడ గ్రామం శెట్టిబలిజ పేటలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కలగంపూడి మాజీ సర్పంచి పొత్తూరు జ్యోతి అధ్యక్షత వహించారు. సభలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు కె.ప్రియాంక మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. సభలో ముస్కుడి జయశ్రీ మల్లుల నాగలక్ష్మి, శెట్టిమి నాగమణి, పి.సత్యనారాయణమ్మ, చొప్పల గీత, జిల్లెళ్ల శ్రావణి, పల్లెరు సుభద్ర పాల్గొన్నారు.

ఆకివీడు : మహిళల పట్ల రోజురోజుకూ లైంగిక హింస, వివక్ష పెరిగిపోతున్నాయని ఐద్వా పట్టణ కార్యదర్శి సంతక ఉదయ కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా సంఘ కార్యాలయంలో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు డోకల లక్ష్మి అధ్యక్షతన మహిళా సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఉదయ కుమారి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో స్త్రీలు పురుషులతో అన్నిటా సమానంగా ఎదుగుతున్నారన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి.పార్వతి, ఎన్ . లావణ్య, ఎస్‌కె.అమ్మాజీ, బి.గీత, అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు.

'మహిళా పక్షపాతి జగన్'

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఎక్కడా లేనివిధంగా రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం పైగా పదవులను మహిళలకు కేటాయించి రాష్ట్ర చరిత్రలోనే మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రి జగన్ నిలిచారని వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల అన్నారు. బుధవారం ఆమె నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళలంటే హోం మేకర్ కాదని హోమ్ మినిస్టర్ పదవి కూడా చేయగలరని ఓ మహిళకు హోంమంత్రి పదవి ఇచ్చారన్నారు. ముఖ్యంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఉమా సోమేశ్వర స్వామి ఆలయానికి ఛైర్మన్‌గా కోడె విజయలక్ష్మి, ఎంసి వైస్ ఛైర్మన్‌గా సునీతను నియమించి ఆయన కూడా మహిళలకు పెద్దపీట వేశారన్నారు. సమావేశంలో వీరవాసరం సర్పంచి చిలికే మంగతాయారు, మాజీ కౌన్సిలర్లు పాలవెల్లి మంగ, బ్యానర్ విజయ్ దుర్గ, కానబోయిన వెంకటరమణ పాల్గొన్నారు.

రూ.70 లక్షలతో అభివృద్ధి : సర్పంచి

ప్రజాశక్తి - ఉండి

సర్పంచిగా గెలుపొందిన రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్ఆర్‌పి అగ్రహారంలో సుమారు 70 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎన్ఆర్‌పి అగ్రహారం సర్పంచి సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కనకదుర్గ వెంకటాచార్యులు మాట్లాడుతూ డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు సహాయ సహకారాలతో బిసి, ఎస్‌సి కాలనీలో 14 గ్రావెల్ రోడ్లు నిర్మించామన్నారు. మెయిన్ విలేజ్‌లో మూడు గ్రావెల్ రోడ్లు, రెండు రేవులు, చెరువుగట్టుపాలెంలో మూడు గ్రావెల్ రోడ్లు కలిపి మొత్తం 20 రోడ్లు నిర్మించామని తెలిపారు. నూతనంగా 100 తాగునీరు కనెక్షన్లు, 120 పింఛన్లు, 70 రేషన్ కార్డులు, పేదలకు 240 ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు తెలిపారు. పూడిక పనులు కూడా మొదలుపెట్టామని తెలిపారు. ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామాన్ని పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఆరు నెలలకోసారి డ్రెయినేజీ ప్రక్షాళనతో పాటు బ్లీచింగ్ కొట్టి గ్రామాన్ని శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన వెంటనే 20 లక్షల నిధులతో బైపాస్ రోడ్డును తలపించేలా కాలవ గట్టును చదును చేసి గ్రావెల్ రోడ్డు వేస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు చేయడానికి సహకారాలు అందించిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

డిఎన్ఆర్ కళాశాల పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం డిఎన్ఆర్ కళాశాల నూతన పాలకవర్గం ఏక్రగీవంగా ఎన్నికైంది. కళాశాల అధ్యక్ష కార్యదర్శులుగా గోకరాజు వెంకట నర్సింహరాజు, గాదిరాజు సత్య నారాయణరాజు (బాబు) ఏక్రగీవంగా ఎన్నిక కావడంతో కళాశాలలో 13 మంది పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు. పాలకవర్గ సభ్యులుగా అల్లూరి సుబ్బరాజు, కూనపరాజు రామకృష్ణంరాజు, కొత్తవెంకట శ్రీరామనారాయణ, కొత్తపల్లి శివరామరాజు, గోకరాజు పాండు రంగరాజు, చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, చేకూరి శ్రీనివాసరాజు, జంపన రామలింగరాజు, నంద్యాల మదన్మోహన్ లచ్చిరాజు, మంతెన వెంకట కృష్ణంరాజు, మంతెన వెంకట విశ్వనాథ నారాయణవర్మ, సత్యనారాయణ రాజు, వేగేశ్న బంగార్రాజు ప్రమాణ స్వీకారం చేశారు. దంతులూరి నారాయణ రాజు ఆశయాలకు అనుగుణంగా కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు, గాదిరాజు అన్నారు.